# ఖమ్మం పల్లి సీతంపేట ఇప్పలపల్లి గ్రామాలను మంథని మండలంలో చేర్చాలి

**అగ్నిధార న్యూస్ మంథని :**

ముత్తారం మండలం నుంచి ఖమ్మంపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి గ్రామాలను మంథని మండలంలో చేర్చాలని ఏట సంపత్ శనివారం మంథని ఆర్ డి ఓ కు వినతి పత్రం సమర్పించారు. ముత్తారం మండల కేంద్రానికి పోవడానికి 15,16 కిలోమీటర్ల దూరం ఉంటుందని పేర్కొన్నారు.దూరం ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. అలాగే ముత్తారం పోవడానికి రోడ్డు సౌకర్యం, రవాణా సౌకర్యం లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వినతిపత్రంలో తెలిపారు.ముత్తారం కంటే మంథని మాకు 10,12 కిమీ దగ్గరగా ఉంటుందన్నారు. మంథనికీ పోవడానికి రోడ్ సౌకర్యం, బస్సు సౌకర్యం ఉన్నదన్నారు.ఎటు చూసినా మంథని మాకు సౌకర్యంగా ఉంటుంది కాబట్టి గ్రామ ప్రజల బాధలు గుర్తించి తప్పకుండా మంథని మండలంలోకి మా గ్రామాలను కలపాలని వినతి పత్రంలో ఏటా సంపత్ కోరారు.



# సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారుడు

అగ్నిధార న్యూస్ మంథని :హైదరాబద్ లోని కోట్ల విజయం భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో డిసెంబర్ 31 నుండి జనవరి 1,2,3 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి సి.ఎం. కప్ కరాటే పోటీలలో మంథని ప్రాంతానికి చెందిన పెడిపాటి బాబీ వర్మ సిల్వర్ మెడల్ , డుల్ గచ్ దేవాన్ష్ బ్రాంజ్ మెడల్ తో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో అత్యధిక ప్రతిభను కనబరిచినట్లు ,సీనియర్స్ విభాగంలో -60 కె జి లో సిల్వర్ మెడల్ గెలుపొందినట్లు మంథని జె కె ఏ షోటోకాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సీఎం కప్ లో గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి గా 15000/- ప్రకటించింది.గెలుపొందిన బాబి వర్మ ని జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్ , ఇండియా కోచ్ కీర్తన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య , కియో రాష్ట్ర ట్రెసరర్ మల్యాల రామస్వామి ,పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ , శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.




## మేఘున్నఅభయస్తం భరోసా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లా కేంద్రంలో లిగాంధీనగర్ 19 వ వార్డులో మరణించిన శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.

వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 19 వ వార్డుకు చెందిన శాంతమ్మ శనివారం మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ వనపర్తి %మీగూ% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఆంజనేయులు అందరూ కలిసి మరణించిన శాంతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి) జిల్లా** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు,అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది సమర్పించే 'చాదర్'ను హైదరాబాద్ లో జహిరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కర్, మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మత పెద్దలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్వీర్ ,జహిరాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి మక్సుద్ హన్మంతరావు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, హఫీజ్ ,శాఖిర్ అలీ, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలిల సమస్యలు పరిష్కరించాలని నాల్గవ రోజు నిరవధిక సమ్మె




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద జరుగుతున్న సమ్మెలో సివిల్ సప్లై హమాలిస్ యూనియన్( సిఐటియు అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ బాలయ్య మాట్లాడుతూ, గత సంవత్సరం క్రితం పెంచిన హమాలీ రేట్ల ఒప్పందం ప్రకారం మరియు ఇతర అలవెన్సులు ఎరియర్స్ తో సహా చెల్లించే వరకు అమాలిస్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె ఆపే సమస్య లేదని అన్నారు .ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో విడుదల చేసి హమాలీలకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో, యూనియన్ నాయకులు కడారి యాదయ్య, జంగయ్య, కృష్ణా, నరేష్, బీరయ్య ,మల్లేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు చైర్మన్ మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీకి చెందిన సంగాయిపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ బంటు రాములమ్మ మరణించడం జరిగింది. సంగాయిపల్లి గ్రామ యువకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ , మృతురాలి భర్త బంటు బాలకిష్టయ్యకు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజీ వార్డ్ మెంబర్స్ ఉదయ్ శంకర్, అనురాధ తిరుపతి, పబ్బ శేఖర్, పబ్బ రమేష్, బంటు జగదీష్, బంటు గాలయ్య,గండి గళ్ళ కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– తెలియజేసిన మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్**




**అగ్నిధార న్యూస్ మంథని :**హైదరాబాద్ లోని రాష్ట్ర మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం లో ఫిషరీస్ రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయికుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ , మంథని మత్స్యశాఖ డైరెక్టర్ గుండా సాగర్. అనంతరం వారు మాట్లాడుతూ.... మత్స్యకారులను మత్స్యకార రైతులుగా గుర్తించి ఈ సంవత్సరం నుండి అయిన మత్స్యకార్మికులకు నాణ్యమైన పెద్దసైజు చేపపిల్లను పంపిణీ జరిగేలా చూసి మత్స్యశాఖ ప్రభుత్వ పథకాలు ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేయడం జరిగింది అని తెలిపారు.

## గన్న రమేష్ దశదిన కర్మలకు హాజరైన సమతా సైనికులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** రామగుండం కార్పొరేషన్ 1 వ డిజన్ పాముల పేటకు చెందిన గన్న రమేష్ రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ డిసెంబర్ 25న మృతి చెందారు. వారి దశదినకర్మలను శనివారం పాముల పేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై గన్న రమేష్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా అండగా ఉంటామని భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చీమల ఆనంద్ , జిమ్మిడి అశోక్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, మృతుని కుమారులు రాకేష్, మహేష్ తదితరులు అన్నారు.

## ఆలా శశివర్ధన్ రెడ్డి కి నివాళులర్పించిన రావుల



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** శనివారం దేవరకద్ర నియోజకవర్గంమాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నా కీ,శే,ఆల శశివర్ధన్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా భూత్పూర్ మండలం అన్నా సాగర్ గ్రామంలో ప్రథమ వర్ధంతి లోమాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, వారితో పాటు నాయకులు వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పి. విశ్వేశ్వర్ మాజీ ఎంపీపీ జి. శ్రీమతి మౌనిక,మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి , ప్రశాంత్, ప్రేమ దానం, కొత్తకోట బాలయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## పి ఆర్ టీ యు. నూతన సంవత్సర క్యాలెండర్న్ ఆవిష్కరించిన విద్యాధికారి మద్దిలేటి





**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** శనివారం వనపర్తి పట్టణంలోని ఎం ఆర్ సి కార్యాలయం యందు వనపర్తి మండల విద్యాధికారి మద్దిలేటి పి ఆర్ టీ యు తెలంగాణ స్టేట్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం మండల విద్యాధికారికి పి ఆర్టి యు సంఘం తరపున పలువురు ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఆర్ టీ యు అధ్యక్షులు, యమ్ బౌద్ధ రెడ్డి, పి ఆర్ టి యు వనపర్తి మండల అధ్యక్షులు ఎమ్ . బాల నాగయ్య తో పాటు ,సంఘము జిల్లా,మండలం నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

